
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 8 నవంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





'రైతు భరోసా' నగదు జమ

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా.. పిఎం కిసాన్ నగదు పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 2.19 లక్షల మందికి రూ.90.55 కోట్ల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో ముఖ్యమంత్రి నేరుగా జమ చేశారు. మంగళవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రాంతంలో జరిగినకార్యక్రమంలో బటన్ నొక్కి నిధులు విడుదల చేశారు. అందులో భాగంగా కలెక్టరేట్లో నిర్వహించిన రైతుభరోసా.. పిఎం కిసాన్ నగదు అందజేసే కార్యక్రమానికి ఎంఎల్సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జడ్పి చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ ఎం. హరినారాయణన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్రెడ్డిలు పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి,



చెక్కు విడుదల చేస్తున్న కలెక్టర్, హరినారాయణన్ జెడ్పి చైర్పర్సన్ ఆనం అరుణమ్మ

రహదారులా.. రాకాసి గుంతలా..!

రహదారులు అభివృద్ధికి చిహ్నాలంటారు..జిల్లా అంతా అభివృద్ధి , సంక్షేమంతో ఆనందంగా ఉందని గొప్పలు చెబుతోన్న వైసిపి ప్రజా ప్రతినిధులు, వైసిపి నేతలు జనం మధ్యకు రావాలంటే భయపడిపోతున్నారు.. రెండు రోజుల నుంచి జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే గుంతల్లా ఉన్న రోడ్లు వర్షపు నీటితో చిన్నపాటి కాలువను తలపిస్తున్నాయి. రోడ్డు ఎక్కాలంటేనే పాదచారులు, వాహనదారులు వణికి పోతున్నారు. ఏ గుంతలో పడతామోనని భయపడు తున్నారు. రోడ్డు పైకి వచ్చే ప్రతి ఒక్కరూ వైసిపి ప్రభుత్వాన్ని, ఆపార్టీ నేతలను తిట్టిపోస్తున్నారు. వైసిపి ప్రజా ప్రతినిధులు, నేతలు రోడ్లను చూసి భయటకు రావడం లేదు. " ఒక్కరూపాయి నిధులు లేకుండా ఏం చేస్తాం.. జనంకు ముఖం చూపించలేకపోతున్నాం" వైసిపి నేతలు గోడు వెళ్లగక్కు తున్నారు..

○వర్షాలతో పాదాచారుల యాతన
○వైసిపి నేతలను తిట్టిపోస్తున్న జనం
○రోడ్డెక్కాలంటేనే భయం..భయం..



కావలి - తుమ్మలపెంట రోడ్లు గుంతలు మయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తుంది. అందులో ప్రధానమైనది రోడ్డు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పిఆర్, ఆర్అండ్బి, మున్సిపాలిటీ రోడ్డు అధ్వానంగా మారుతున్నాయి. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రోడ్ల మరమ్మతులు, నూతన నిర్మాణాలు దాదాపుగా నిలిచిపోయాయని తెలుస్తోంది. సాధారణ రోజుల్లో భారీ గుంతలు పడిన రోడ్లల్లో ప్రయాణం చేయాలంటే పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాపితంగా వర్షాలు కురుస్తుండడంతో ఆ గుంతలు నీటిలో కలిసి బురదలుగా మారుతున్నాయి. పెద్ద గుంతలతో ద్విచక్ర వాహనదారులు పడిపోతున్నారు. బస్సుల ప్రయాణం సాగడం లేదు. జనం గగ్గోలు పెడుగున్నారు. ప్రభుత్వాన్ని తిట్టిన తిట్లు తిట్ట కుండా తిడుతున్నారు. ఆయా శాఖ అధికారులు రోడ్ల స్థితి గురించి ఎవరు ప్రస్తావించినా చూస్తాం. చేస్తాం అంటూ తప్పించుకుంటున్నారు. ప్రయివేటుగా మాట్లాడుతోన్న సమయంలో ప్రభుత్వ నిధులు ఇవ్వకుండా ఏం చేయగలం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా సర్వీసులో ఇలాంటి పరిస్థితులు చూడలేదంటూ గగ్గోలు పెడుతు న్నారు. ప్రజలకు సమాధానం చెప్పకుండా తప్పించుకు తిరుగు తున్నారు. గ్రామీణ రోడ్లు మరీ దారుణంగా మారాయి.

ఇవి రోడ్లేనా..!

జిల్లా వ్యాపితంగా రోడ్ల పరిస్థితి చూసిన జనం ఆగ్రహంతో ఊగిపోతున్నారు. గుంతల్లో ఎలా గొలా పడ్డాం. ఇప్పుడు బురద, నీటి కుంటలతో ప్రయాణం చేయాలంటేనే భయపడిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు నగరంలోని అపోలో ఆసుపత్రి నుంచి జాతీయ రహదారికి వెళ్లే రోడ్డు నాలుగేళ్ల నుంచి మరమ్మతులకు నోచుకోలేదు. భారీ వాహనాలు గుంతల్లో చిక్కుకొని జెసిబిల సాయంతో బయటపడుతున్నారు. కావలి నుంచి కొత్త సత్రం, అన్నగారిపాళెం, జువ్వలదిన్నె మీదుగా బీచ్ వరకు వెళ్లే బీచ్ రోడ్డులో 18 గ్రామాలున్నాయి. ఈ ప్రాంత ప్రజలు రోడ్ల మీద తిరగాలంటేనే వణికిపోతున్నారు. కావలి–తుమ్మలపెంట రోడ్ల పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ కనిపించడం లేదు. జాతీయ రహదారి నుంచి కావలికి వెళ్లే ముసునూరు ప్రాంతంలోని రోడ్లు దెబ్బతిన్నాయి. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని జొన్నవాడ, నరసింహకొండ, ములుమూడి, సౌత్ మోపూరు, కందమూరు, పాత వెల్లంటి, గొల్లపల్లి 15 గ్రామాల ప్రజలు నాలుగేళ్ల నుంచి యాతన పడుతున్నారు. ప్రభుత్వాన్ని వేడుకున్నా కనికరించడం లేదు. ఈ మార్గంలో ప్రయాణమంటేనే జనం మండిపోతున్నారు. కొడవలూరు నుంచి బీరం గుంట, నార్త్ మోపూరు, అల్లూరు రోడ్ల పరిస్థితి చెప్పడానికి అవకాశం లేదు. కొత్తకోడూరు పర్యటన కేంద్రంలోనూ మహలక్ష్మీపురం– కోడూరు రోడ్లు గుంతల్లో ఉంది. ఇలా గ్రామీణ ప్రాంతాల రోడ్ల దుస్థితి చూసి జాలిపడడం తప్ప చేసేదేమీ లేదు. ప్రజల ఆగ్రహానికి భయపడుతోన్న కొందరు ఎంఎల్ఎలు, సర్పంచ్లు సొంత డబ్బులతో గుంతలు పూడ్చుకుంటున్నారు. అధికారులు కూడా ఈ పరిస్థితి గురించి మాట్లాడం లేదు.



కొడవలూరు - అల్లూరు రోడ్డు దుస్థితి



ప్రజల ఆగ్రహంతో నెల్లూరు రూరల్లో ఓ నేత సొంత నిధులతో గుంతలు పూడ్చుతోన్న దృశ్యం

జనానికి ముఖం చూపించలేకున్నాం..
వైసిపి నేత

"సార్ మా గురించి తిడుతున్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. మేం సర్పంచ్లుగా గెలిచి నప్పటి నుంచి నిధులు లేవు. జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. సర్పంచ్ అయినందుకు మేం సొంత డబ్బులు ఖర్చుచేసి గుంతలు పూడ్చుతున్నాం. అధికారుల పరిస్థితి మాకంటే దారుణంగా ఉంది. ఎవరూ ఏం చేయలేదు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

10 నుంచి సైన్స్ సంబరాలు

నెల్లూరు :స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని సంఘమిత్ర ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో ఈ నెల 10వ తేదీ నుంచి నిర్వహించనున్న చెకుముకి సైన్స్ సంబరాలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. మంగళవారం జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ అధ్యక్షులు ఉదయభాస్కర్ మాట్లాడుతూ దేశ వ్యాప్త శాస్త్ర ప్రచార ఉద్యమం నవంబరు 7వ తేదిన డాక్టరు సి.వి.రామన్, మేడమ్ క్యూరిల జయంతి రోజును పురస్కరించుకొని జనవిజ్ఞాన వేదిక ప్రారంభించనట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీను నాయక్ మాట్లాడుతూ జోతీష్యం పేరుతో ప్రజలు ఏ తరహాలో మోసపోతారో వివరించారు. జిజిహెచ్ డాక్టరు ఎస్కె కాలేషాబాషా మాట్లాడారు. కళాకారులు ఎ.విజయకుమార్, ఎన్. రమణయ్యలు విజ్ఞాన గీతాలను ఆలపించారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి,కోశాధికారి పి.విద్యాచరణ్, కార్యదర్శి మాదాల రాము, రక్తదాత సుబ్బారావు ఉన్నారు.



క్షౌర వృత్తిదారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నాయి బ్రాహ్మణ క్షౌర వృత్తి దారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. స్థానిక త్యాగరాజస్వామి గుడిలో జరిగిన సమావేశంలో సంఘం గౌర వాధ్యక్షులుగా గోనుగుంట రమేష్, ప్రెసిడెంట్గా పాకల మల్లికార్జున రావు, వైస్ ప్రెసిడెంట్గా నూతలపాటి రాధయ్య ,సెక్రెటరీగా నూతలపాటి మహేష్, సహాయ కార్యదర్శిగా నాదెళ్ల బ్రహ్మయ్య, ట్రెజరర్గా నాదెళ్ల నాగరాజును ఎన్నుకున్నారు. సంఘం సలహాదారులుగా స్వర్ణ సుబ్బారావు, మహర్షి శ్రీను, వల్లూరి కోటేశ్వరరావు, నాదెళ్ల కోటేశ్వరరావు లను సమావేశం ఎన్నుకొంది. సంఘం క్షౌరవృత్తి దారుల సమస్యల పరిష్కారానికి కషి చేయాలని నిర్ణయించింది.

యుద్ధం నిలిపివేయాలి

11న వామపక్షాల శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానుష యుద్ధాన్ని ఆపాలని వామపక్ష పార్టీలు ఈ నెల 11వ తేదీ నిర్వహించతలపెట్టిన ర్యాలీలో ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయా పార్టీల నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం సంతపేటలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు మూలం రమేష్, దామా అంకయ్య మాట్లాడుతూ తమ సొంత ప్రాంతంలోనే 75 ఏళ్లుగా తమ దేశం ఏర్పాటు కోసం పోరాడుతూ శరణార్థులుగానూ, బంధీలుగానూ జీవిస్తున్న పాలస్తీనా ప్రజలపై అధునాతనమైన ఆయుధాలతో నెల రోజుల నుండీ ఇజ్రాయెల్ వైమానిక దాడులు, భూతల దాడులు చేస్తూ 'జాతి నిర్మూలనపై వైపు పయనించడం దారుణ మన్నారు. ఆస్పత్రులు, శరణార్థుల శిబిరాలు, నివాస ప్రాంతాలపై కూడా నిరంత రమూ బాంబులు వేయడం వల్ల ఇప్పటివరకు 3,760 మంది పిల్లలతో సహా 9,200 మరణించారన్నారు. న్యాయమైన పోరాటం చేస్తున్న పాలస్తీనా ప్రజలకు మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ మేరకు యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదీన వామపక్షాల ఆధ్వర్యంలో నగరంలో నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. సుందరయ్య విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు సమావేశంలో సిపిఐ ఎంఎల్ నాయకులు సాగర్, లక్ష్మిరెడ్డి, మోహన్ రావు, రాంబాబు, సిపిఐ నాయకులు అరిగెల సాయి, సయ్యద్ సిరాజ్, శాన్వాస్, రామరాజు, మున్నా, నాగేంద్ర ఉన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ, వామపక్షాల నాయకులు

రైతులకు చేసిన సాయం ఏదీ..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం రైతులకు సాయం విషయంలో అబద్దాలు చెబుతోందని, మీరు చేసిన సాయం ఏమిటీ చెప్పాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దారు ణంగా అబద్ధాలను ప్రచారం చేసుకునే ప్రభుత్వాన్ని చరిత్రలో ఎప్పుడూ చూడలేదన్నారు. ఈ లెక్కలన్నీ చూస్తుంటే గతంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నట్లు చూపిన డాక్యుమెంట్లలా ఉన్నాయన్నారు. రూ.1.75 లక్షల కోట్లలో రైతుల కోసం ఖర్చుపెట్టింది రూ.36 వేల కోట్లులోపే. అందులోనూ కేంద్ర ప్రభుత్వ నిధులున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతుల కోసం ఖర్చుపెట్టిన నిధుల వాస్తవ వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాని డిమాండ్ చేశారు. ఏనాడూ రైతుల ముఖం చూడని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేరుతో ఈ రోజు కోట్లు ఖర్చుపెట్టి పత్రికల్లో ప్రకటన ఇచ్చారని తెలిపారు. రైతుల నుండి క్వింటాలుకు అదనంగా 20 కిలోల వరకు ధాన్యం తీసుకోవడంతో పాటు ఆర్నెల్లకు కూడా నగదు చెల్లించకుండా సాయం చేశామని చెప్పుకుం టున్నారన్నారు.. వైసీపీ ప్రభుత్వం నిజంగా రైతులకు మేలు చేసివుంటే జాతీయ స్థాయిలో అన్నదాతల తలసరి అప్పు రూ.74500గా ఉంటే ఆంధ్రప్రదేశ్ లో రూ.2.50 లక్షలుగా ఎందుకుందని ప్రశ్నించారు.



మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి

ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తాం..

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గంలో వెనుకబడిన వర్గాలను రాజకీయంగా ఎదగనివ్వకుండా ఎంఎల్ఎ అణిచివేస్తున్నారని, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలు ఆ వాస్తవాలను గ్రహించాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంలో భాగంగా కందుకూరు పట్టణం 17, 19వ వార్డులోని ప్రాంతంలో మంగళవారం ఉదయం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సమస్యలు తెలుసుకుంటూ, జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాలను స్థానికులకు వివరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు స్థానికులతో మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను వార్డు అధ్యక్షుడు ఉన్నం కష్ణమోహన్, దివి శ్రీనివాసరావు వార్డు నాయకులు పిడికిటి రఘునాధరావు, గంటా శ్రీకాంత్, దండే ఏడుకొండలు, దండే వెంకటేశ్వర్లు, రామిశెట్టి సురేష్, తిరుమల శెట్టి నవీన్, షేక్ అబ్దుల్ ఫయాజ్, షేక్ ఫాజల్ పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు ఉన్నారు.

'జగనన్న సురక్ష'తో మెరుగైన వైద్యసేవలు

ప్రజాశక్తి-కందుకూరు :. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్యాన్ని అందరికీ అందించాలనే ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటకు ఆరోగ్య సేవలు తీసుకవచ్చారని జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ పేర్కొన్నారు. కందుకూరు కోటు వారి స్ట్రీట్ 2 సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో పాల్గొన్న జెసిఎస్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గహానికి ఆరోగ్య సేవలు అందించే లక్ష్యంతో శాసనసభ్యులు మానుగుంట మహీధరరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుపై ప్రత్యేక దష్టి సారించారన్నారు. మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, రావులకొల్లు బ్రహ్మానందం పాల్గొన్నారు.

యూనిఫాం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :శ్రీనివాస పెట్రోల్ బంకు యజమాని కుందూరు రమణా రెడ్డి శ్రీ చైతన్య ప్రైమరీ,హైస్కూలు, కందుకూరు, కోటారెడ్డి నగర్ బ్రాంచ్ స్కూలు బస్సు డ్రైవర్లకు మంచి మనసుతో యూనిఫాం, ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. శ్రీ చైతన్య యాజమాన్యం, ప్రిన్సిపాల్ బి.సురేష్ , అర్ఐ అనిల్ కుమార్, ఎఓ సురేష్ నాయుడు , జిల్లా ట్రాన్స్ పోర్ట్ ఇంఛార్జి ఆకుల మోహన్ పెట్రోల్ బంకు యజమాని కుందూరు రమణా రెడ్డిని అభినందించారు. శ్రీ చైతన్య స్కూలు సిబ్బంది, బస్సు డ్రైవర్లు, పెట్రోల్ బంకు మేనేజర్ శ్రీవాసులు వర్కర్లు పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : దేశవ్యాప్తంగా గత నెలలో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (కెఎటి) 2023 ఒలంపియాడ్ పరీక్షా ఫలితాల్లో కందుకూరు శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పట్టణంలోని కోటారెడ్డి నగర్లోని శ్రీ చైతన్య హైస్కూల్ ఆవరణంలో అభినందన సభ మంగళవారం జరిగింది. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుచున్న విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 36 మంది విద్యార్థులు రెండో దశకు అర్హత సాధించి రికార్డు సష్టించారని స్కూలు ప్రిన్సిపాల్ బొడ్డు సురేష్ తెలిపారు. మ్యాథ్స్ అసెస్మెంట్ టెస్ట్ లో 11మంది, ఫిజిక్స్ అసెస్మెంట్ టెస్ట్ లో 10 మంది,కెమెస్ట్రీ అసెస్మెంట్ టెస్ట్ లో 15 మంది చొప్పున 36 మంది విద్యార్థులు రెండో దశకు అర్హత సాధించారన్నారు. ఆవిద్యా ర్థులను ఎజిఎం అంజయ్య , అర్ఐ అనిల్, కోఆర్డినేటర్ శ్రీనివాసులు , సి బ్యాచ్ ఇంచార్జ్ , డీన్ బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

వలంటీర్ల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి-ఉలవపాడు : మండలంలోని సచివాలయం పరిధిలో ఖాళీగా వున్న వాలంటీర్లను భర్తీ చేసేందుకు 25వ విడత గ్రామ వాలంటీర్ ఖాళీభర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్టు ఎంపిడిఒ ఎల్ చెంచమ్మ తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ దాఖలు చేసుకోవచ్చున్నారు.

యునాని వైద్య సేవలపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లూరు :ప్రభుత్వ యునాని వైద్య కేంద్రంలో నిరంతరం ఉచితంగా అందజేస్తున్న మందులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని యునాని వైద్య అధికారిని డాక్టర్ విమల పేర్కొన్నారు. గుడ్లూరు వైద్య ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు ఎఎన్ఎంలు వైద్య సిబ్బందితో యునాని మందులు గురించి అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. పకతిసిద్ధంగా దొరికే వనమూలికలు తేనెతో తయారుచేయబడిన మందుల గురించి డాక్టర్ విమల ప్రియదర్శిని తెలిపారు. స్థానిక ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ఓ గదిలో ఏర్పాటు చేసిన ఈ నాని వైద్య కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆశా వర్కర్లు ఉన్నారు.

క్రీయాశీలక రాజకీయాల్లోకి 'పోతుల'

2024 ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు రాజకీయంగా మళ్లీ క్రియాశీలకం కానున్నరనే ప్రచారం జోరుగా సాగుతుంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిత్వం కోసం ఆయన మళ్లీ క్రియాశీలకం కానున్నారని వినిపిస్తోంది. తొలుత పోరుగునే ఉన్న కొండపి నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభ్యులుగా గెలిచిన పోతుల రామారావు 2014 ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగారు. వైసిపి అభ్యర్థిగా జయకేతనం ఎగర వేశారు. అయితే ఆయన వైసిపిలో ఎక్కువ రోజులు కొనసాగలేదు. 2017లో పార్టీ ఫిరాయించారు. టిడిపి కండువా కప్పుకున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా కందుకూరు బరిలో నిలిచి ఓటమి చెందారు. అయితే ఆ తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాలకు దాదాపు దూరంగా ఉన్నారు. కొంతకాలం తర్వాత వచ్చిన అనారోగ్యం కూడా ఆయనను క్రియాశీల రాజకీ యాలకు మరింత దూరం చేసింది. ఆరోగ్యం కోలుకున్నాక కూడా ఆయన కందుకూరు నియోజకవర్గంలో కొంత రాజకీయ సంబంధాలు నెరుపు తున్నప్పటికీ అది నామ మాత్రమే. నియోజకవర్గంలోని కొందరు ఇళ్లకు శుభ, అశుభ కార్యక్రమాలకు వెళ్లడానికే పరిమి తమయ్యారు. పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం లేదు. ఈలోగా టిడిపి అధిష్టానం నియోజకవర్గ ఇన్ఛార్జిగా ఇంటూరి నాగేశ్వరరావును నియమించింది. ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు నియోజకవర్గ మంతట కలియ తిరుగుతున్నారు. మరో మాజీ శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం నాగేశ్వరరావుకు అండగా నిలుస్తున్నారు. అయినా చివరి క్షణంలో అధిష్టానం పార్టీ అభ్యతత్వం పోతుల రామారావుకు ఇస్తుందని ఆయన అభిమానులు ఏడాది కాలం నుంచి ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారం సాగుతున్న నేపథ్యంలోనే పోతుల ఇంట ఒక పెళ్లి నిశ్చితార్థానికి కందుకూరు నియోజకవర్గంలో వెయ్యి మందిని ఆహ్వానిం చారు. పోతుల రామారావు సోదరుడైన పోతల ప్రసాద్ కుమార్తె నిశ్చితార్థం ఈనెల 9న ఒంగోలులో జరగనుంది. కందు కూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని టిడిపి ముఖ్య కార్యకర్తలకు ఆహ్వానాలు అందాయి. పోతుల రామారావు శాసనస భ్యుడిగా ఉన్న సమయంలో ప్రసాద్ అధికారిక రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు. ఆయనకు కూడా నియోజకవర్గంలోని కొందరు టిడిపి నాయకులతో సంబంధాలు ఉన్నాయి. ఈ ఆహ్వానాల నేపథ్యంలోనే పోతల రామారావు మళ్లీ శాసనసభ ఎన్నికల బరిలోకి దిగడానికి పోటీ పడుతున్నారనే చర్చ నియోజకవర్గంలో ఆయన అభిమానులు ప్రారంభించారు. ఆరోగ్య సమస్యల రీత్యా పోతల రామారావు కాకపోతే తన సోదరుడు ప్రసాదు క్రియాశీల రాజకీయాల్లోకి దిగవచ్చనే ప్రచారం సాగుతోంది.



పోతుల రామారావు, మాజీ ఎంఎల్ఎ

పిహెచ్సి సేవలపై సమీక్ష

ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిహెచ్ సి అభివద్ధి కమిటీ సమావేశం మంగళవారం వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఐశ్వర్య ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్రెడ్డి పాల్గొని మాట్లాడారు. గత సమావేశంలో జరిగిన ప్రణాళికను చదవగా ఎంఎల్ఎ వినానద్ర. వాటిలోని తప్పులను సరి చేసు కోవాలని సూచించారు. ఎంపిడిఒ ఎల్. చంచమ్మ గ్రామ సర్పంచ్ మానికల నాగలక్ష్మి, వైద్యశాల అభివద్ధి చైర్మన్ అమనబ్రోలుబ్రహ్మయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు కోటిలింగం, వెంచర్ల చంద్రశేఖర్, భీమయ్య, బాలకోటయ్య ఉన్నారు.

11న 'చలో హైదరాబాద్'

ప్రజాశక్తి - లింగసముద్రం : ఈ నెల 11న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం లింగసముద్రం పంచా యతీలోని జంపాల వారి పాలెంలో నాయకులు కరపత్రాలను విడుదల చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పిం చాలని కోరుతూ హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో మాదిగ,ఉప కులాల విశ్వరూప మహసభను నిర్వహిస్తు న్నారన్నారు.ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. ఎస్సి వర్గీకరణ లక్ష్యసాధన అనేది మాదిగ, ఉపకులాల సుధీర్ఘ ఆకాంక్ష అని తెలిపారు. విశ్వరూప మహసభకు పెద్ద సంఖ్యలో గ్రామాల నుంచి, మండలాల నుండి తరలిరావాలని కోరారు. ఎం ఆర్పిఎస్ మండల నాయ కులు కత్తి మధు,కత్తి కిరణ్,కత్తి కిశోర్,పత్రా సురేష్ ఉన్నారు.




గర్భిణులకు అవగాహన

ప్రజాశక్తి-గుడ్లూరు : గర్భిణులు కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధాని మాతత్వ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రూ. 5000 నగదు పొందవచ్చని డాక్టర్ మారుతి రావు తెలిపారు. స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో ప్రత్యేక సమావేశం మంగళవారం జరిగింది. గర్భిణులు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలోని వైద్య పరీక్షలు చేయించుకొని రక్తహీనత నివారణకు మందులు తీసుకోవాలన్నారు. ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది గర్భవతులకు అవగాహన కల్పించాలన్నారు.

'ప్రకాశం'లో వర్క్షాప్

ప్రజాశక్తి-కందుకూరు

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ సెకండ్ ఇయర్ ఈసిఇ విద్యార్థులకు మంగళవారం నుంచి వారం రోజుల పాటు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ డిజైన్ వర్క్ షాప్ను నిర్వహిస్తున్నారు. వర్క్షాప్ నిర్వహిస్తున్న విశిష్ట ఇన్నోవేటర్స్ ప్రయివేట్ మిటెడ్ గుంటూరు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. సాయి సాందీప్ మాట్లడుతూ ప్రకాశం విద్యార్థులు వర్క్ షాప్లో పట్టుదల క్రమశిక్షణ కనబరిచారన్నారు. ఎంట్రెప్రెన్యూర్స్ భావజాలాన్ని అందిపుచ్చుకొని ప్రకాశం విద్యార్థులు స్టార్ట్ అప్ కంపెనీలను ప్రారంభించి ఆదర్శంగా నిలుస్తారనే నమ్మకం తనకు ఉందన్నారు. మినిస్ట్రీ ఆఫ్ మైక్రో, స్మాల్ , మీడియం ఎంటర్ప్రైజెస్ సంస్థ స్టార్ట్ అప్ లకు అందించే ఆర్థిక సహాయాన్ని పొందే ప్రక్రియలో విద్యార్థులకు తోడ్పాటు ఇస్తామన్నారు. కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా భారత్ పిసిబి ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉందన్నారు. భారత్ లో పుష్కలంగా ఉన్న పీసీబీ డిజైనర్ ఉద్యోగాలను తమ విద్యార్థులు అందిపుచ్చుకునేలా తమ కళాశాల నిర్వహిస్తున్న పిసిబి వర్క్ షాప్ లు ఉపయోగపడతాయన్నారు.ఈ వర్క్ షాప్ లో విద్యార్థులందరూ కొత్త విషయాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని ప్రిన్సిపాల్ సిహెచ్ రవికుమార్ ఆకాంక్షించారు. కాలేజీ యాజమాన్యం విద్యార్థుల అభివద్ధిని ఆకాంక్షించి ఇలాంటి వర్క్ షాపు లను నిర్వహించడం హర్షనీయమన్నారు. విశిష్ట సంస్థ టెక్నికల్ డైరెక్టర్ శాస్త్రి, ఇసిఇ అధ్యాపకులు రామకోటేశ్వరరావు, ఎస్ఖె మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంచర్ల విజయ శ్రీనివాస్

జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు
కరేడు విద్యార్థిని ఎంపిక

ఉలవపాడు : మండలంలోని కరేడు పి వి ఎస్ ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ –19 బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు పి శ్రీనివాసులు తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుంచి 6 తేదీ వరకు ఆత్మకూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రకాశం జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించి జిల్లా జట్టు నాలుగో స్థానం సాధించడంలో ప్రధాన పాత్ర పోషించిన 10వ తరగతి విద్యార్థిని చౌటూరి అమృత ఎపి జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు చెప్పారు. ఆ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసులు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీధర్ రెడ్డి అభినందించారు.

పొట్లూరు సర్పంచి సుబ్బరాజు మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు :మండలంలోని పొట్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ పూసపాటి సుబ్బరాజు (80) అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. సర్పంచి పోస్టను సుబ్బరాజు గ్రామ అభివద్ధి కోసం ఎంతో కషి చేశారని గ్రామస్తులు తెలిపారు. మండల వైసిపి నాయకులు ఆయన భౌతికఖాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పారిశుధ్యం మెరుగుపడాలి

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు మండలంలో వర్షాలు కురిసినందున ప్రతి గ్రామంలో పారిశుధ్ధం పనులు మెరుగుపరచాలని వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు గ్రామ పంచాయతీ సెక్రటరీకి సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి మండలంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త 'సి.వి.రామన్'

నెల్లూరు :దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తల్లో ఒకరు సర్ సి.వి.రామన్ అని డాక్టరు రామ చంద్రారెడ్డి ప్రజా వైద్యశాల మెడికల్ సూపరింటిండెంట్ డాక్టరు బి.రాజేశ్వరరావు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక అపోలో సెంటర్ సమీపంలోని డాక్టరు జెట్టి దశరథరామిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సి.వి.రామన్ సైన్స్ సెంటర్లో ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పిపిసి మెడికల్ సూపరింటిండెంట్ డాక్టరు బి.రాజేశ్వరరావు, జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం మేనేజర్ జయరామిరెడ్డి, శ్రీరాంమూర్తి హాజరైయ్యారు. ముందుగా సి.వి రామన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం డాక్టరు బి.రాజేశ్వరరావు సి.వి.రామన్ ఖ్యాతిని వివరించారు. జెడిఆర్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ కె.రామూర్తి, కన్వీనర్ జి.కామయ్య, ట్రస్టు కార్యదర్శి ఎం.సూర్యప్రకాశరావు, ప్రజాశక్తి మేనేజర్ కె కోటేశ్వరరావు, జెవివి నాయకులు ఆనందరాంసింగ్, సంఘమిత్ర హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సివి రామన్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణలు

నెల్లూరు :డివైఎఫ్ఐ 43వ వార్షికోత్సవాన్ని పురస్కరించుని నగరం, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని పలు డివిజన్లలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. వెంకటేశ్వరపురం ప్రాంతంల్లో డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నగర కార్యదర్శి నరసింహ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బాబు, మనీ, కె చిన్న, ప్రవీణ్ ,హర్ష ,రవి, మాజీ నాయకులు పి సూర్యనారాయణ, మూలం ప్రసాద్, నక్క వెంకటేశ్వర్లు, నారాయణ, పెంచలయ్య ఉన్నారు.

ఎన్టిఆర్ నగర్లో : నగరంలోనీ 11వ డివిజన్ ఎన్టిఆర్ నగర్ ,మూడు జెండాల సెంటర్లలో డివైఎఫ్ఐ జెండాను ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కర్తం.బాబు ఆవిష్కరించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణ, బి.నరసింహ పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడారు.

డైకాస్ రోడ్డు సెంటర్లో : డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా మంగళవారం డైకాస్ రోడ్డు సెంటర్ వద్ద డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీపీ నరసింహ, ఎంవి రమణ మాట్లాడారు. డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు వంకదారి శ్రీనివాసులు సెక్రటేరియట్ సభ్యులు దేవతాటి పవన్ కుమర్ ,ప్రసాద్, మాజీ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బత్తల కష్ణయ్య పాల్గొన్నారు.



బొల్లినేని సెంటర్లో : స్థానిక 37 డివిజన్ పరిధిలోని బొల్లినేని సెంటర్, అగర్వాల్ సెంటర్లల్లో డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావసంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక నాయకుడు హరిప్రసాద్ డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరించారు.



క్రీడాకారులతో ప్రిన్సిపల్ జి.వరకుమారి

ముగిసిన కబడ్డీ కోచింగ్ క్యాంపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అక్టోబర్ 30, 31 తేదీల్లో జరిగిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలలో 12మంది కబడ్డీ క్రీడాకారులను యూనివర్సిటీ టీముగా సెలెక్ట్ చేసి ఇచ్చిన కోచింగ్ మంగళవారంతో ముగిసింది. ఆ టీముకు సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు క్యాంపు ఇన్‌ఛార్జిగా, రామిరెడ్డి కృష్ణమూర్తి కోచ్‌గా నవంబర్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు డాక్టర్ ఎన్‌ఆర్‌కెజిడిగ్రీ కళాశాలలో కోచింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ శిక్షణ పూర్తయిన అనంతరం ఈ టీము జెఎన్‌టియు యూనివర్సిటీ కాకినాడలో జరిగే దక్షిణ భారతదేశ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలలో పాల్గొంటుంది. ఈ పోటీలు నవంబర్ 9 నుండి 12వ తేదీ వరకు జరుగుతాయి. ప్రిన్సిపల్ జి.వరకుమారి, శిక్షణ నిర్వాహకులు సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా యూనివర్సిటీ తరఫు ఆడబోయే క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో కోచ్ కృష్ణమూర్తి, లైబ్రేరియన్ శ్రీనివాసులు, కళాశాల కమిటీ అధ్యక్షులు కనిశెట్టి రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీములోని 12మంది క్రీడాకారులు

ఎన్‌ఆర్‌కెజిడిగ్రీ కళాశాలకు చెందిన టి.సందీప్, ఎస్.దేవదత్త, కార్తీక్, ఎస్‌కె ఇస్తాం బాబు, శ్రీ సాయి కళాశాల కావలి చెందిన అర్జున్, నరేంద్ర, ఏడుకొండలు, కావలి జెబి కళాశాల చెందిన దినేష్, విఎస్‌యు కాలేజ్ నెల్లూరుకు చెందిన సూర్య, జెడిసి కోవూరు చెందిన శ్రీధర్, శ్రీ చైతన్య కావలికి చెందిన వెంకట సాయి, విఎస్‌యు కాలేజీ కావలికి చెందిన మునిరత్నంలు ఉన్నారు.

రేపటి నుంచి పల్లెకు పోదాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 9వ తేదీ నుంచి పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రతి సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ బజాన్‌ప్రవీణ్ తెలిపారు. 9న బట్టేపాడు, 10న నువ్వూరుపాడు, 14న చెర్లోయడవల్లి సచివాలయాల పరిధిలో సంక్షేమ బోర్డులను ఆవిష్కరిస్తామన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుండి ప్రజాప్రతినిధులు, అధికారులు సచివాలయంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి సచివాలయాల ద్వారా అందజేస్తున్న సర్వీసుల గురించి వివరిస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు



ప్రజాశక్తి-ఉదయగిరి

ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు అర్హులైన మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని వెంగళరావు నగర్ పంచాయతీలో ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన మహిళ వలంటీర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయసుగల వారు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఇంటర్వ్యూలు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిక జరుగుతుందని, 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని అదే రోజు దరఖాస్తులు పరిశీలిస్తామన్నారు. ఎంపికైన అభ్యర్థులు 10వ తేదీ ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక జరుగుతుందని 13న ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తామన్నారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని కోరారు.



మాట్లాడుతున్న వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు

బస్సుయాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి నియోజకవర్గంలో వైసిపి చేపడుతున్న సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని బోగోలు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు పిలుపునిచ్చారు. బోగోలు మండల వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 9వ తేదీన జరిగే సాధికార బస్సు యాత్రలో జిల్లాలోని నాయకులు పాల్గొంటారని, మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మతిభ్రమించి సోమవారం డిఆర్ ఛానల్ వద్దకు వెళ్లి రూ.20 కోట్లు అవినీతి జరిగిందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. డిఆర్ ఛానల్ పనులు రూ.27 కోట్లు నిధులు విడుదలయితే, జిఎస్‌టి పోను రూ.22 కోట్లు అయితే రూ.20 కోట్లు అవినీతి జరిగిందని అనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. టిడిపి హయాంలో నీరు, చెట్టు పేరుతో వందల కోట్ల రూపాయలను ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెంచలయ్య, మేకల శ్రీను, ఏ కె సుందర్ రాజ్, తోటపల్లి సాగర్, సాల్మన్ రాజ్, జనార్దన్ రెడ్డి, నిర్మల్, నాయబ్ రసూల్, పావయ్య, సురేష్, రాజా, కృష్ణయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-వింజమూరు: మండలం పరిధిలోని [illegible] గ్రామంలో వెలసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చక్రవర్తి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకాలు, కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆదర్శప్రాయుడు 'రాయసం'

విగ్రహావిష్కరణలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



ప్రజాశక్తి ఇందుకూరుపేట

రాయసం వెంకటేశ్వరరావు అందరికీ ఆదర్శప్రాయుడని వైసిపి అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గంగపట్నం గ్రామంలో మాజీ సర్పంచ్ రాయసం వెంకటేశ్వరరావు విగ్రహ ఆవిష్కరణకు స్థానిక ఎంఎల్‌ఎ ప్రసన్నకుమార్ రెడ్డితో కలిసి రాయసం వెంకటేశ్వరరావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అజాత శత్రువు, ప్రజా నాయకులు రాయసం వెంకటేశ్వరరావు విగ్రహ ఆవిష్కరణకు హాజరవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సొంత గ్రామానికి సేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికే దక్కుతుందని, ఒకవేళ అవకాశం వచ్చినా సరైన మార్గంలో ఉపయోగించేవారు అరుదన్నారు. అలాంటి అరుదైన వ్యక్తి రాయసం వెంకటేశ్వరరావు అని కొనియాడారు. రాయసం గంగపట్నానికి 2సార్లు సర్పంచిగా, 3 సార్లు వైస్ సర్పంచిగా, వార్డు మెంబర్‌గా ఆయన చేసిన సేవలు అమోఘమని గుర్తు చేశారు. గ్రామంలో వెంకటేశ్వరరావు చేసిన అభివృద్ధి ఇప్పటికీ మనకు కనిపిస్తుందని తెలిపారు. పల్లిపాలెం తీర ప్రాంతంలో 2004 తుపాను సమయంలో ఆయన సేవలు ఎప్పటికీ మర్చిపోలేమని, గ్రామస్తులను కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. తండ్రి బాటలోనే ఆయన కుమారులు వాసుదేవ రావు, దామోదర రావు, హృషీకేశ రావు ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని, భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆకాంక్షించారు. వెంకటేశ్వర రావు అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ సివి శేషారెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, బిజెపి నేత దువ్వూరు రాధాకృష్ణ రెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి, యువనేత దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, గుణపాటి సురేష్ రెడ్డి, బట్టేపాటి నరేందర్ రెడ్డి, వైసిపి జిల్లా కోశాధికారి కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, వైసిపి యువ నాయకులు కేతంరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, ఇతర ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంపచెట్లు తొలగింపు



ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని వెంగళరావు నగర్ పంచాయతీలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను మంగళవారం ఎంపిపి మూలే పద్మజ వినయ్‌రెడ్డి సొంత నిధులతో తొలగిస్తున్నట్లు సర్పంచ్ మొండ్రు తిరుపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో రోడ్లకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడంతో వాహనదారులు ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. ఈ మేరకు ఎంపిపి తన సొంత నిధులు ఇవ్వడంతో ప్రమాదాలు అరికట్టేందుకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లను తొలగించడానికి చర్యలు చేపట్టేమన్నారు. పంచాయతీలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించామని అందులో భాగంగా పైప్‌లైన్‌ను మరమ్మతులు వేగవంతం చేసి నీటిని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కంపచెట్లు తొలగింపుపై వాహన దారులు పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎఎస్‌ఒ విజయ్‌కుమార్

ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో చెరువులు, చెక్ డ్యామ్‌లు మొబైల్ యాప్ ద్వారా గుర్తించడంపై మంగళవారం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇన్‌ఛార్జి ఎఎస్‌ఒ విజయ్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ఆదేశాల మేరకు మండలంలో వ్యవసాయ చెరువులు, చెక్ డ్యామ్‌లు ఎక్కడెక్కడ ఉన్నాయో మొబైల్ యాప్ ద్వారా గుర్తించి ఆన్‌లైన్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపెందుకు అందరూ సహకరించాలని కోరారు. ఆ విధంగా ప్రజలకు చెరువులు, చెక్ డ్యాముల ద్వారా ఉపాధి, వాటి ప్రాముఖ్యత, ఒక చెరువు ద్వారా ఎన్ని ఎకరాలకు నీరు అవసరం అవుతుందో తెలుస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ సెక్టార్‌లో ఉన్న చెరువులు, చెక్ డ్యాములను గుర్తించాలన్నారు. వీటి కింద ఊట చెరువులు కూడా వస్తాయన్నారు. కార్యక్రమంలో ఎపిఒ సునీల్‌కుమార్, గ్రామ రెవెన్యూ అధికారులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



11న చలో హైదరాబాద్

ప్రజాశక్తి-ఉదయగిరి

నవంబర్ 11 హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగలు ఉపకులాలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు బెజవాడ బాలగురవయ్య మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఆయన మాట్లాడుతూ మాదిగలు మాదిగ ఉపకులాల విశ్వరూపం మహాసభ కరపత్రాలను ప్రభుత్వ కార్యాలయాలు పట్టణ ప్రజలకు పంపిణీ చేశామన్నారు. ఈ మహాసభకు ప్రధాని నరేంద్ర మోడీ వస్తారని ప్రతి మాదిగ బిడ్డ శ్రేయోభిలాషులు అందరూ నడుంబిగించి వేలాదిగా తరలి ఈ మహాసభకు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. వీరివెంట ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు బకీరు జాషువా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు



ప్రజాశక్తి బుచ్చిరెడ్డిపాలెం

జొన్నవాడ లోని కామాక్షితాయి దేవస్థానంలో మంగళవారం హుండీలు లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థాన చైర్మన్, పాలక మండలి సభ్యులు, దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి సమక్షంలో నిర్వహించారు. ఆగస్టు 16వ తేదీ నుండి నవంబర్ 7వతేదీ వరకు అనగా 84 రోజులకు గానూ హుండీల ద్వారా ఆదాయం రూ.45,66,929, సింగపూర్ డాలర్స్ 10, లండన్ (ఇంగ్లాండ్) పౌండ్స్ 20, బంగారం వస్తువులు 185గ్రాములు, వెండి వస్తువులు 383.100 గ్రాములు ఉన్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి విరుపావఝ్ఝుల గిరికృష్ణ, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షణ అధికారిగా డి.చంద్రశేఖర్ రావు, సహాయ కమిషనర్, కార్యనిర్వాహనాధికారి, వేణుగోపాల స్వామి దేవస్థానం, మూలపేట, నెల్లూరు నగరం, స్థానిక ఎపిజి బ్యాంక్ అధికారులు, బ్యాంక్ అప్రైజర్, ఆలయ సిబ్బంది, పోలీస్ వారు, విద్యాసాగర్, కృష్ణ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అన్నదాతకు వైసిపి ప్రభుత్వం అండ



కలెక్టరేట్‌లో అధికారులతో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆరుగాలం వ్యయ ప్రయాసలకు ఓర్చి ఎన్నో కష్టనష్టాలను అనుభవించి వ్యవసాయం సాగు చేస్తున్న రైతులకు అండగా నిలిచేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్ఆర్ రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు పెట్టుబడి సాయం కింద నగదు అందజేసి వారిని ఆదుకుంటున్నారని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 5వ విడత డాక్టర్ వైఎస్ఆర్ రైతు భరోసా పిఎం కిసాన్ నిధుల విడుదల చేసిన సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో పేద రైతులను ఆదుకునే లక్ష్యంతో ప్రవేశపెట్టిన రైతు భరోసా నగదు వరుసగా 5వ ఏడాది వారి ఖాతాల్లో జమ చేయడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. జగనన్న నిర్వహించిన ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని అధికారంలోకి వచ్చిన అనంతరం రైతుల అభ్యున్నతి కోసం ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని, ఇందులో ప్రధానంగా పెట్టుబడి సాయం కింద రైతు భరోసా నగదు అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5వ విడతలో 53.55 లక్షల మంది రైతున్నల ఖాతాల్లో రూ.2,205 కోట్ల నగదును అందజేసినట్లు వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 38,086మంది రైతులకు రూ.15.4 కోట్ల నగదు జమైందని వివరించారు. ఇందులో స్వంత భూమి కలిగిన రైతులకు 37,898మంది రైతులకు రూ.15.16 కోట్లు, కౌలు భూములు కలిగిన 176మంది రైతులకు రూ.23.80 లక్షలు దేవాదాయ భూమిలో చేసుకుంటున్న 12మంది రైతులకు రూ.1.60 లక్షలు వంతున నగదు విడుదల చేశారన్నారు. మండలాల వారీగా ఆత్మకూరు మండలంలో 7149 మంది రైతులకు రూ.2.9కోట్లు, అనంతసాగరం మండలానికి 6103 మందికి రూ.2.5కోట్లు, అనుమసముద్రం పేట మండలానికి 5687 మందికి 2.3కోట్లు, మర్రిపాడు మండలం 7739 మంది రైతులకు రూ.3.1కోట్లు, సంగం మండలానికి 4300 మంది రైతులకు రూ.1.8కోట్లు, చేజర్ల మండలానికి 7078 మందికి రూ.2.9 కోట్లు వంతున నిధులు మంజూరయ్యాయని వివరించారు. వ్యవసాయాన్ని పండుగ చేసి రానున్న దీపావళి పండుగ ముందుగానే అన్నదాతకు ముందస్తు పెట్టుబడి నిధిని అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి నియోజకవర్గ రైతాంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

ప్రజారక్షణ భేరి జయప్రదానికి పిలుపు



మాట్లాడుతున్న శివప్రసాద్

ప్రజాశక్తి-మర్రిపాడు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అన్ని కార్మికసంఘాలు సంఘటితంగా ఎదుర్కోవాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సిఐటియు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శివప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరిలో కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి మూలి వెంగయ్య, సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, అధ్యక్షులు జీ.శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మికుల మండల కార్యదర్శి దండు జాన్సన్, మధ్యాహ్న భోజన కార్మిక మండల కార్యదర్శి బి.రాములమ్మ, ఆశా వర్కర్ మండల కార్యదర్శి కామాక్షమ్మ, అధ్యక్షురాలు భారతి, సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ రంతుల్లా, అంగన్వాడీ సెక్టార్ కార్యదర్శి టి.లక్ష్మి, ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి గౌరవరం శామలమ్మ, అధ్యక్షురాలు మూలి ప్రమీల, కాశింబి, సిపిఎం సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్, సుధాకర్, సూర్యనారాయణ, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ కరిష్మా

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మారిన వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మండలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారిని డాక్టర్ కరిష్మా అన్నారు. మంగళవారం ఆశ డే సందర్భంగా స్థానిక వైద్యశాలలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రెఫరల్ కేసుల వారిని జిల్లా వైద్యశాలకు తీసుకెళ్లి మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతి గ్రామంలోని పాఠశాలలో మంచినీటి వనరులలో ఫ్లోరోసిస్ ఉందో లేదో గుర్తించాలన్నారు. ఫ్లోరోసిస్ లక్షణాలు ఉంటే వాటర్ శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపాలన్నారు. సమావేశంలో సిహెచ్ఒ రాజశేఖర్, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

డిబిఎస్‌లో సి.వి.రామన్ జయంతి



ప్రజాశక్తి-కావలి

నేటి విద్యార్థులకు సర్ సి.వి. రామన్ మార్గదర్శకుడు అని డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో సర్ సి.వి.రామన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులతో మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ "రామన్ ఎఫెక్ట్"ను కనుగొని, భారత దేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారని తెలిపారు. తద్వారా ఆయనకు 1930లో 1954లో నోబెల్ బహుమతి, 1954లో "భారత రత్న" లభించిందని తెలిపారు. ఇటువంటి గొప్ప శాస్త్రవేత్త నేటి విద్యార్థులకు ఆదర్శం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ సర్ సి.వి. రామన్ తన "రామన్ ఎఫెక్ట్" ను ధ్రువపరచిన రోజును మనం "జాతీయ సైన్స్ దినోత్సవం"గా జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు సి.వి.రామన్ లాంటివారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, తమలోని సృజనాత్మకతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యు.వి.సుజల, పరిపాలనాధికారి జి.రమేష్ బాబు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా రహదారులు

- రాకపోకలకు అవస్థలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మర్రిపాడు

నందవరం క్రాస్ రోడ్ నుంచి నందిపాడు వరకు సుమారు 20 కిలో మీటర్లు పూర్తిగా గుంతలమయంగా మారి వాహనదారుల రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు సైతం రోడ్డు మరమ్మతులకు కనీస చర్యలు చేపట్టకుండా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో ఈ రహదారిలో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో గుంతలు నీటితో నిండి ఏ గుంత ఎంత లోతు ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. రోడ్డుకు ఇరు వైపులా మోకాలు లోతు గుంతలు ఉండటంతో రాత్రి సమయంలో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు కనిపించక ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. రహదారుల శాఖ, అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ పట్టించు కోకపోవడం శోచనీయం. నెల్లూరు నుంచి నిత్యం పలురకాల వాహనాలు ఉదయగిరి ప్రాంతానికి వెళ్తుంటాయి. రాత్రి సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ఎన్నో ప్రమాదాలు సంభవించాయి. ఇటీవల గడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్లు ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడి డ్రైవర్లు సురక్షితంగా ప్రాణాలతో బయట పడ్డారు. ద్విచక్ర వాహన దారులు, ఆటోవాలాలు ఈ రోడ్డు మీద ప్రయాణం కొనసాగించాలంటే హడలిపోతున్నారు. కనీసం ఈ గుంతల్లో మట్టి కూడా పోసే పరిస్థితి లేకుండా పోయింది. ఎన్నోయేళ్లుగా ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోక పోవడంతో వాహన చోదకులు, ప్రయాణికులు, వ్యవసాయ కూలీలు, ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మరమ్మతులు చేపట్టినా కాంట్రాక్టర్ జేబులు నింపుకున్నారే గానీ నాణ్యత లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓ మోస్తరు వర్షానికే రోడ్లు చిత్తడిగా మారుతు న్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



గుంతలమయంగా ఉన్న రోడ్డు



విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-కలువాయి

మండలంలోని తోపుగుంట గ్రామంలో కషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి ద్వారా రైతులకు తెల్ల జొన్నలు, ఎన్‌టిజే5లను అభివద్ధి వంగడం వాటి లక్షణాలు దిగుబడి సుమారు 30 క్వింటాలు ఎకరాకు వస్తుందని తెలియజేశారు. జీవన ఎరువులు అయినటువంటి పాస్ఫోర్టు సాల్వకలైజింగుకు బ్యాక్టీరియా పొటాషియం రాయితీలలో అందిస్తున్నామని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వైఎస్‌ఆర్ రైతు భరోసా రెండో విడతలో భాగంగా మండలంలో 6726 మంది రైతులకు కోటి 34 లక్షల 52,000 రైతులకు జమ చేయడం జరిగిందని ఎఒ ప్రతాప్ తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శివ జ్యోతి, కిరణ్ కుమార్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న ఇంటూరి

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం ఆవరణలో మాలధారులకు అన్నదానం కోసం కొత్తగా భవనం నిర్మిస్తున్నారు. ఆలయ కమిటీ వినతి మేరకు వెంటనే స్పందించిన కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు భవన నిర్మాణానికి తనవంతుగా ఒక లక్షా వెయ్యినూటపదహార్లు రూపాయలను విరాళంగా మంగళవారం అందించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నలబోతుల మురళి, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి, మాదాల వెంకటేశ్వర్లుతోపాటు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కే.శ్రీను పాల్గొన్నారు.

సురేష్ కృష్ణకు డాక్టర్ రేట్

ప్రజాశక్తి-కందుకూరు

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం సైన్స్ కళాశాలలోని భౌతిక శాస్త్ర ఆచార్యులు చేబ్రోలు లింగరాజు పర్యవేక్షణలో స్పెక్ట్రో స్కోపిక్‌మస్టడిస్(ఈఆర్, ఆప్టికల్ అండ్ ఎస్ టి ఐ ఆర్)ఆప్ ట్రాన్సిషన్ మెటల్ అయాన్స్ (వెనిడియం ,మాంగనీస్ అండ్ కాఫర్) డోప్డ్ జింక్ అల్యూమినో బోరో ఫాస్‌పెట్)అనే అంశంపై పరిశోధనా గంధం సమర్పించినందుకుగాను జువ్విగుంటకు



పట్టాను ప్రదానం చేశారు. మండలంలోని కొండికందుకూరు గ్రామం, గౌతమి నగరకు చెందిన జువ్విగుంట సురేష్ కష్ణకు వర్సిటీ రీసెర్చ్ కో-ఆర్డినేటర్ ఆచార్య పి కిరణ్మయి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థి జువ్విగుంట సురేష్ కష్ణ ను కళాశాల ప్రిన్సిపల్ కె.గంగాధర్ రావు, ఎం విభాగాధిపతి బిఓఎస్ చైర్మన్ సంధ్యాకోల్‌తో పాటు తోటి పరిశోధక విద్యార్థులు అభినందించారు.

రెవెన్యూ లక్ష్యాలను సాధించాలి..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తిపన్ను, కుళాయిపన్ను, డ్రెయినేజీ పన్ను కమర్షియల్ భవనాల బకాయిలు పన్ను, యూజర్ ఛార్జీల వసూళ్లకై సచివాలయాలకు నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ సచివాలయాల అడ్మిన్, శానిటేషన్, అమెనిటీస్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని సచివాలయ కార్యదర్శులు, ఇంజినీరింగ్, రెవెన్యూ విభాగం, ఆరోగ్య శాఖ, అధికారులతో స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో మంగళవారం సమీక్ష సమావేశాన్ని



మాట్లాడుతున్న కమిషనర్

నిర్వహించారు. సమీక్షా సమావేశానికి ఆలస్యంగా హాజరైన సచివాలయాల కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో వెనకబడిన కార్యదర్శులు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలన్నారు. ప్రతీ 15 రోజులకు ఒకసారి రెవెన్యూ, కుళాయి పన్ను, యూజర్ ఛార్జీలు వసూళ్లపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించి పురోగతిని పర్యవేక్షిస్తానన్నారు. రానున్న మూడు నెలల్లో బకాయిలు పెండింగు లేకుండా అన్ని రకాల పన్నులను పూర్తిస్థాయిలో వసూళ్ల చేయాలన్నారు. సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంజయ్, చంద్రయ్య, ప్రసాద్, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టరులు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో అరాచక పాలన'

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైసీపీ ప్రభుత్వంలో అభివద్ధి జాడేలేదని.. అయితే అరాచక పాలన సాగిస్తూ ప్రతిపక్షాలను, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ భయాందోళన సష్టిస్తున్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగరంలోని 6వ డివిజన్‌లో జీనిగలవారి వీధిలో...బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజులతో కలిసి మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వారు



ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి నారాయణ

గడప గడపకు వెళ్లి...వైసీపీ వైఫల్యాలను ప్రజలకి తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రానికి...చంద్రబాబు సిఎం అయితేనే... మీ భవిష్యత్ గ్యారెంటీ ఉంటుందని వివరించారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగు తోందన్న విష యం.. .ప్రజలందరికి తెలుసుకున్నార న్నారు. ఎవరైనా అన్యాయాన్ని ప్రశ్నిస్తే..వారిని జగన్ ప్రభుత్వం భయపెట్టి...వారిపై అక్రమ కేసులు పెట్టించడం దుర్మార్గ మన్నారు. అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... నెల్లూరు అభివద్ధి చెందాలంటే నారాయణ గెలవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, స్టేట్ కార్యదర్శి రాజా నాయుడు, కువ్వరపు బాలాజీ, ప్రశాంత్, కొండ ప్రవీణ్, అన్నపూర్ణ, వేణు పాల్గొన్నారు.

విరిసిన అందాల హరివిల్లు..

-తన్మయం చెందిన ప్రజలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఆకాశంలో విరిసిన హరివిల్లు అపురూప దశ్యం ప్రజలను తన్మయ పరిచింది. మంగళవారం వినీల గగనతలంలో విరిసిన ఈ ఇంద్రధనస్సు మండలంలోని తోటపల్లి పంచాయతీ కామాక్షినగర్ ప్రాంతంలో కనువిందు చేసింది. ఈ అపురూప దశ్యాన్ని ఫెల్లోషిప్ చర్చ్ ఆఫ్ గా డ్ సంస్థ చైర్మన్ కుందవరం బాబి



ఇమ్మానుయేల్ తన కెమెరాలో బంధించారు. నీటి బిందువు లపై కాంతి పరావర్తనం, వక్రీభవనం ద్వారా ఇం ద్రధనస్సు సంభవిస్తుందని సైన్స్ చెబుతోంది. ఇది ఆకాశంలో ఏడు రంగు రంగుల చాపం రూపం లో ఉంటుంది. మొదటి రకం ఇంద్ర ధను స్సు పరిపూర్ణ అంతఃపరావర్తనం ద్వారా జరిగి తే, ద్వితీయ ఇంద్రధనుస్సు వాతా వరణం లోని నీటి బిందువుల్లో రెండుమార్లు పరావర్తనం అవ టం వల్ల తయారవుతుంది. ఏదేమైనా ఓ వైపు వర్షం, మరోవైపు గగనతలంలో విరిసిన అందమైన హరివిల్లు అపురూప దశ్యం ప్రజలకు ఒకింత సేపు కనువిందు చేసింది.



విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తున్న అధికారులు

శనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని ఆనందపురం గ్రామంలో రైతులకు రబీ సీజన్లో శనగ విత్తనాలను 40శాతం రాయితీతో 500 క్వింటాళ్లను కందుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు పి.అనసూయ, మండల వ్యవసాయాధికారి వి.రాము అధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం కాక్ 2774 క్వింటాల్ జెజి- 11 10క్వింటాల్ రైతులు బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయడం జరిగింది. ఇప్పటి వరకు మండలంలో 2వేల క్వింటాల్ ఎపి సీడ్స్ ద్వారా రైతు భరోసా కేంద్రాలలో సరఫరా చేశామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ టి.వెంకటేశ్వర్లు, సిహెచ్ బ్రహ్మయ్య, రైతులు పాల్గొన్నారు. జగన్ మోహన్ రెడ్డి 2వ విడత రైతు భరోసాను నగదు రూపంలో మండలంలోని 8582మంది రైతులకు రూ.3.5 కోట్లు నగదు నేరుగా రైతుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి తెలియజేశారు.

నేడు కందుకూరులో జగనన్నకు చెబుదాం.

ప్రజాశక్తి-కందుకూరు

నేడు(బుధవారం) కందుకూరులో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు. బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం నిర్వహిస్తున్నదని,పట్టణం, మండలం లోని గ్రామాల ప్రజలు తమ సమస్యలకు సంబందించిన అర్జీలతో వచ్చి పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

కోవూరులో అధ్వానంగా రోడ్లు..

నిద్రావస్థలో అధికారులు

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గుమ్మళ్లదిబ్బ, ఇనమడుగు, జమ్మిపాళెం, పాటూరు, గంగవరం రోడ్లు గుంతలమయంగా ఉన్నాయి. ద్విచక్రవాహనదారులు గుంతల్లో పడి గాయాలైన సందర్భాలున్నాయి. అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకున్న దాఖలాల్లేవు. ఇకనైనా సంబంధిత అధికారులు రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

కందుకూరు డివిజన్‌లో వర్షం..

పంటలకు మేలు..రైతుల్లో ఆనందం

ప్రజాశక్తి-కందుకూరు: వర్షాభావంతో వేగిపోతున్న కందుకూరు ప్రాంతంలో తనివి తీర వర్షం కురిసింది. వ్యవసాయ శాఖ కందుకూరు సబ్ డివిజన్ ప్రాంతంలోని అన్ని మండలాల లోనూ ఆదివారం రాత్రి నుంచి సోమ, మంగళవారాల్లో మధ్యాహ్నం వరకు ముసురు పట్టి వర్షం కురిసింది. గుడ్లూరు మండలం లో 125.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కందుకూరులో 115.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోద యింది. ఉలవపాడు మండలంలో 113.2 మిల్లీమీటర్ల వర్షం కురి సింది. లింగసముద్రం మండలంలో 97.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. వలేటివారిపాలెం మండలంలో కేవలం 24.5 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదైంది. మూడు నుంచి నాలుగు దుక్కుల వర్షం కురవడంతో వివిధ పంటలకు ప్రయోజ నం చేకూరింది. వలేటివారి పాలెం మండలంలోని అంకభూపాలపురం వంటి చోట్లా బెట్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న మినుము పంట సేద తీరింది. మరింత వర్షం కురిస్తే అక్కడ సాగులో ఉన్న మినుము పంట బతికే అవకాశముంది. సాధారణంగా కందుకూరు, మలేటివారి పాలెం, లింగసముద్రం, మండలాల్లో మినుము పంట ఎక్కువగా సాగు చేస్తారు. ఈ సారి వర్షాభావం వల్ల నామ మాత్రం గానే మినుము సాగు చేశారు. ఈ వర్షం వల్ల బంగినపల్లి మామిడి తోటలకు కూడా ప్రయోజనం చేకూరింది. బంగినపల్లి మామిడి తోటలు డిసెంబర్ - జనవరిలో పూతలకొస్తాయి. బంగినపల్లి మామిడి తోటలు మళ్లీ పూతకు రావాలంటే సత్తువ కలిగి ఉండాలి. గత సీజన్‌లో మామిడికాయల కోతలు తర్వాత వర్షాభావ పరిస్థితులు కొనసాగడంతో బంగినపల్లి మామిడి తోటలు ఇప్పటివరకు తిరిగి పుంజుకోలేదు. మామిడి తోటలకు సాగునీటి వసతి లేకపోవడంతో రైతులు ఎరువులు వేయడానికి వీలు కాదు. ఇప్పటి వర్షం తో బంగినపల్లి మామిడి తోటల్లో ఎరువులు వేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారు. పునాస మామిడి తోటలకు వర్షం వల్ల కొంత నష్టం జరిగింది. జులై- జనవరి మధ్య కాయలు కాసే పునాస మామిడి తోటలు ఇప్పుడు కొన్నిచోట్ల పూతలు, పిందెలతో ఉన్నాయి. ఈ పునాస మామిడి తోటలో దశల దశలుగా పూతల పూసి కాయలు కాస్తాయి. పూత మీద ఉన్న పునాసమామిడి తోటల్లోని పూతలు వర్షం వల్ల దెబ్బతిన్నాయి. వాటికి తెగుళ్ల ఆశించే ప్రమాదముంది. సరివి, జామాయిల్ తోటలు ,సపోటా తోటలు, వేరుశనగ వంటి పంటలకు ఈ వర్షం వల్ల ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది.

ప్రజాశక్తి - లింగసముద్రం :రెండు రోజులు నుంచి కురుస్తున్న వర్షాలు మెట్ట పైర్లుకు జీవం పోశాయి. చాలా కాలం నుంచి వానలు కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఈ వర్షాలు ఎంతో ఉపయో గపడనున్నాయి. మంగళవారం లింగసముద్రంలో భారీ వర్షం కురిసింది. వానలు పడటంతో ముందుగానే పోలా లను సిద్ధం చేసుకున్న పొగాకు, మిర్చి రైతులు నాట్లుకు సిద్ధమయ్యారు. ముందుగా పొగనాట్లు, మిర్చి సాగు చేసిన పైర్లకు ఈ వర్షాలు బాగా ఉపయోగపడతాయని తెలిపారు.